మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 25 జనవరి 2024 పేజీలు 8

## రహదారులకు సంబంధించిన భూసేకరణ

# పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇరిగేషన్, జాతీయ రహదారు లకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, రెవెన్యూ, జాతీయ రహదారి ఇంజనీర్లు, అధికారులతో భూసేకరణ, ఇరిగేషన్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఎల్.బి.సి, పాలమూరు రంగారెడ్డి, ఉమామహేశ్వర రిజర్వాయర్, దిండి బ్యాలెన్సింగ్ రిజర్వయర్, జాతీయ రహదారి పనులకు సంబంధించి, భూసేకరణ కారణంగా నిలిచిపోయిన పనులు, పునరావాస కేంద్రాల పురోభివృద్ధి, ఇతరత్రా సమస్యల పై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లికేషన్స్, అడ్మిన్‌కు సంబంధించిన బడ్జెట్ ఈ.ఎన్.సి. నుండి విడుదల చేయించాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించి ప్యాకేజ్ 29 కింద అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్యాకేజ్ 30కి సంబంధించి డి.పి.ఆర్ ప్రకారం అమోదిత అలైన్మెంట్ ప్రకారం పనులు కొనసాగించాలని సూచించారు. మార్కండేయ రిజర్వాయర్ పై సమీక్షిస్తూ భూసేకరణ పనులు పి.ఎన్. స్టేజ్ లో ఉన్నవాటిని అవార్డ్ స్టేజ్ కి తీసుకురావాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. దిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ముంపు బాధితుల కొరకు వారికి దగ్గరనే ఉన్న నల్గొండ జిల్లాలో పునరావాసం కల్పించేందుకు స్థలం కేటాయిస్తే ముంపు బాధితులతో మాట్లాడి తరలించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లాకు సంబంధిన ఈ. ఈ ఇరిగేషన్ ను సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుండి నంద్యాలకు వెళ్లే జాతీయ రహదారి జిల్లాలో 79.3 కిలోమీటర్లు మేరకు సాగనున్న రహదారి విస్తీర్ణ పనులకు 110 హెక్టార్ల భూసేకరణ కావలసి ఉండగా ఇప్పటివరకు 60 హెక్టార్ల భూ సేకరణ అవార్డు కాగా, ఇంకా కావలసిన 50 హెక్టార్ల భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేసి అందించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంజూరైన జాతీయ రహదారి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ

మిగతా 2లో

# విద్యార్థులు చదువులో రాణించాలి

### ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** విద్యార్థి దశలోనే విద్యార్థులు మంచి ప్రవర్తనతో కష్టపడి చదివి విద్యారంగంలో ముందుకు రావాలనిఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వందేమాతరం టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వందేమాతరం ఫౌండేషన్ మండల కన్వీనర్ బచ్చిరెడ్డి బహుమతుల దాతగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశికళభీమ్ రెడ్డి. జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ కృష్ణయ్య. ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్. ఆంజనేయులు యాదవ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్. మాజీ ఎంపీటీసీ సభ్యులు యాదవ్ కుమార్ . రాజు గౌడ్. శేఖర్. నాగరాజు. రామస్వామి విక్రమ్ తేజ గౌడ్. గోవిందు యాదవ్. ప్రభాకర్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినందుకు ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా లో ఎస్సీ కార్పొరేషన్ నిధులను బోగస్ఏజెన్సీలను సృష్టించి నిధులను మళ్లించిన సొంత అకౌంట్ లోకి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం సంబంధించిన అంశంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఇద్దరు ఉద్యోగస్తులను విధుల నుండి సస్పెన్షన్ చేశారు. నిధుల మళ్లింపు పై ఇద్దరి ఉద్యోగస్తులపై పోలీస్ కేసు నమోదు చేసి, వారికి సంబంధించిన అకౌంట్లను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్లాల్ తెలిపారు. ఇద్దరు ఉద్యోగస్తులపై ఎంక్వయిరీ అధికారిని నియమించినట్లు, మళ్లింపు నిధులను రికవరీ చేయనున్నట్లు ఆయన ఈడిఎస్సీ కార్పొరేషన్ రామ్ లాల్ తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికల్లో

# సమిష్టిగా కృషి చేయాలి

- **మహబూబ్‌నగర్ కాంగ్రెస్ విస్తృత కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యేలు**
- **ప్రజలకు అండగా ఉంటా - వంశీచంద్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని ఆ దిశగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జెజెఆర్ ఫంక్షన్ హాల్‌లో మహబూబ్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యులు డా॥ వంశీచంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసుధన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనురూద్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డా॥ ఫర్నికా రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి నాయకులు ఉబేదుల్లా కొత్వాల్, యస్. వినోద్ కుమార్ కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదిరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా॥ వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మేజార్టితో గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కటిగా నెరవేరుస్తున్నామని పార్లమెంట్ ఎన్నికల్లో ఈ అంశంపై ప్రజల్లో ఫోకస్ పెట్టాలని ఆయన సూచించారు. తాను ప్రజలకు అందుబాటులో ఉండి

మిగతా 2లో

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము పుటాన్ దొడ్డి నందు బుధవారం ఈ రంగారెడ్డి అధ్యక్షులు అధ్యక్షతన మార్క్ షెడ్ వారి ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు ఇట్టి కార్యక్రమం నందు అధ్యక్షులు ఈ రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం 12 % మించకుండా మరియు మట్టి పెల్లలు లేకుండా పిఎసిఎస్ పుటాన్ దొడ్డి హెడ్ క్వార్టర్ ఎర్రవల్లి చౌరస్తా సంఘ కార్యాలయమునకు తీసుకురావాలని కోరడమైనది రైతులు తమ ధాన్యాన్ని తీసుకొచ్చేముందు పాస్ బుక్ జిరాక్స్ సాగు ధ్రువీకరణ పత్రం మరియు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను విధిగా తీసుకువచ్చి తమ ధాన్యాన్ని విక్రయించాలని కోరడమైనది ఇటిక్యాల మండలం మరియు ఎర్రవల్లి మండలము రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం వారు నిర్ణయించే ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరడమైనది ఇట్టి

మిగతా 2లో

## 25 కోట్లతో అచ్చంపేటకు

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు

- విద్యార్థులు, నిరుద్యోగులకు వివిధ రంగాల్లో శిక్షణకు ఉపయోగం
- అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వెనుక స్థల పరిశీలన
- ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాక్ ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను

మిగతా 2లో



## పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇతరత్రా పనుల విషయంలో ఎప్పటికప్పుడు రెవిన్యూ, ఇరిగేషన్, జాతీయ రహదారి శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, పాలమూరు రంగారెడ్డి ఎస్సి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ ఆర్డిఓ రామ్ రెడ్డి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, అచ్చంపేట ఆర్డిఓ గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్, ఇరిగేషన్ ఈఈలు మురళి, సంజీవరావు, జాతీయ రహదారి ఈఈ కల్వకుర్తి రాజేందర్, డిపిఆర్ఓ సీతారాం, వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులఏఈలు, డిఈలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్‌యస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ ఈ ప్రాంతాన్ని పూర్తిగా అవినీతి మయం చేశారని ఎక్కడ చూసిన భూకబ్జాలకు పాల్పడుతు ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు అని తెలిపారు. మేము ఈ రోజు మీ ముందు ఎమ్మెల్యేలుగా ఉన్నామంటే దానికి ముఖ్య కారణం కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఫలితమే అన్నారు. కార్యకర్తలను ఎవ్వరు కూడా మరువరు అనే సంగతి గుర్తించుకోవాలన్నారు. గత 2023 ఎమ్మెల్యే ఎలక్షన్‌ల్లో మహబూబ్‌నగర్ జిల్లాలోని 7 స్థానాలను ఏ విధంగా కష్టపడి గెలిపించారో అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని సూచించారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి మార్కెట్ డిఎం భాస్కర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి జడ్పిటిసి, ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి.శెకుపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి. సంఘ డైరెక్టర్లు శ్రీ మధుసూదన్ రెడ్డి, కే నర్సింలు, కృష్ణారెడ్డి పుటాన్ దొడ్డి మహేశ్వర్ రెడ్డి తిమ్మాపురం నారాయణ గార్లపాడు సుదర్శన్ రెడ్డి ఎర్రవల్లి రాగన్న సుందర్ ధర్మవరం మహేశ్వర్ రెడ్డి మునగాల లక్ష్మి నారాయణరెడ్డి వల్లూరు గిడారెడ్డి కొండేరు బషీర్ మియా మరియు రైతులు, సంఘ సభ్యులు మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

అచ్చంపేట. నల్గొండ నియోజకవర్గాలకు కేటాయించడం జరిగింది అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయడం పట్ల నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులు విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి వారిని వివిధ రంగాల్లో ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ 25 కోట్లతో అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం పక్కన నిర్మించడం జరుగుతుంది దీనికి అనువైన స్థలాన్ని స్థానిక ఆర్డిఓ.పంచాయతీ రాజ్ .ఆర్ అండ్ బి శాఖ అధికారులతో కలిసి స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. అదేవిధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి అచ్చంపేట నియోజకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు త్వరలోనే ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో ఆర్డీవో. అన్ని శాఖల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ ఓటర్ అవగాహన ర్యాలీ - ఆర్డీవో రామిరెడ్డి

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నేడు అనగా 25వ తేదీన ఉదయం 9 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓటుహక్కు ప్రాముఖ్యత తెలియజేసే విధంగా ర్యాలీలు నిర్వహించి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించనున్నట్లు నాగర్ కర్నూల్ ఆర్డీవో రాంరెడ్డి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. 25న ఉదయం 9 గంటలకు స్థానిక క్రీడా మైదానం నుంచి అంబేద్కర్‌చౌక్ మీదుగా ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రి వరకు తిరిగి పాత కలెక్టరేట్ మీదగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. 14వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు హాజరుకానున్నట్లు ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువతి యువకులు, యువ ఓటర్లు, ఎలక్ట్రానిక్ ప్రింట్ పాత్రికేయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ ఆర్డీవో రాంరెడ్డి ఒక ప్రకటన ద్వారా కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత : ఎస్సై వెంకటేష్

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని తెల్లవారు జామున 6.గంటల సమయం లో.దేవరకద్ర వాగులో బి మురళి అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని. ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుకుని సువర్ణాధ్యాయం లిఖిద్దాం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుకుని సువర్ణాధ్యాయం లిఖిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో రిపేర్‌లో జరిగిన లోపాల వలన సీలింగ్ పెచ్చులు ఊడిపోవడంతో పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. ఒకవేళ విద్యార్థులు ఆసమయంలో తరగతి గదిలో ఉండి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగుజాగ్రత్త తీసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డిఇఓ రవీందర్‌కు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ బాసిత్, మున్సిపల్ ఇంజనీర్ బస్వరాజ్, డీఇ బెంజిమెన్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట గది లేకపోవడం వల్ల వర్షాకాలంలో ఇబ్బంది జరుగుతుంది అని ఎమ్మెల్యే దృష్టికి రావడం తో వెంటనే షెడ్ తయారీకి ఖర్చు ఎస్టిమేట్ ఇవ్వమని డిఇఓ ను ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన ప్రధాన ఆచార్యుని మరియు సిబ్బందిని కోరారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గాను, స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా మార్చడమే తన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం పదవతరగతిలో వచ్చిన ఫలితాలపై సంతృప్తి లేదని, ఈ సంవత్సరం 100శాతం ఫలితాలు సాధించేందుకు అవసరమైన స్పెషల్ తరగతులు నిర్వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని ఆయన ఆదేశించారు. ఎంతోమందికి విద్యా దానం ద్వారా భవిష్యత్తును ప్రసాదించిన ఈ విద్యాలయాన్ని బాగుచేసి భవిష్యత్తు తరాలకు అందిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. తన వంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం అందజేస్తా అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి ప్రదీప్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్స్ బస్వరాజు, బెంజిమన్, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సి జె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగాఎవరిపైనా ఒత్తిడిలు కక్ష సాధింపులు ఉండవని రాజకీయాలకతీతంగా సమిష్టిగా అభివృద్ధిని సాధించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతవాసి అయినం దున ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధికి నోచుకోనుందన్నారు. సర్వారెడ్డిపల్లి గేటు నుండి ఎల్లికల్ వరకు డబల్ బిటీ రోడ్డు మంజూరు అయిందన్నారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలతో ఏర్పాటుతోపాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ నెలాఖరు వరకు సర్పంచుల కాలపరిమితి అయిపోతుండడంతో వారందరినీ సాదరంగా శాలువాలతో ఎమ్మెల్యే జెడ్పిటిసి కేవీయన్ రెడ్డితో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ వైస్ ఎంపీపీ సంధ్య తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ రంగాపూర్ సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి చారగొండ సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్ జిల్లా కోఆప్షన్ మెంబర్ హమీద్ ఎంపీటీసీలు సర్పంచులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పియు పరిపాలన భవనం ముట్టడిని విజయవంతం చేయండి - పియుజెఎసి చైర్మెన్ బత్తిని రాము



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో బుధవారం విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు . సమావేశంలో పీయూ జేఏసీ చైర్మెన్ బత్తిని రాము మాట్లాడుతూ, గర్ల్స్ హాస్టల్ భవనం ,అధిక ఫీజులు ,హాస్టల్ సమస్యలు, తరగతి గదులు తదితర సమస్యలు తిష్ట వేసాయని వీటి పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన ఫలితం లేదని అందుకే పరిపాలన భవనం ముట్టడి కి విద్యార్థి సంఘాల అధ్వర్యంలో పిలుపు ఇస్తున్నామని కావున విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ యు అధ్యక్షుడు సురేందర్, ఎస్ ఎఫ్ ఐ అధ్యక్షుడు మహేష్,అధ్యక్షుడు భరత్ బాబు, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు శివ,ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ,పిడి ఎస్ యు అధ్యక్షుడు జగదీష్ విద్యార్థి నాయకులు నవీన్, భద్రు, హరికృష్ణ, గోపాల్, రాఘవేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల దరఖాస్తుల స్వీకరణ




**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో బీడీ కార్మికుల సంబంధించిన దరఖాస్తులను గ్రామపంచాయతీ అధికారులు స్వీకరించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి .వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాలలో సంవత్సరాల తరబడిగా బీడీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 58, 59 ప్రకారం బీడీ కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. అదేవిధంగా మరికల్ మండలంలోని ఏ క్లాస్ పూర్ మరికల్ కన్మనూర్ చిత్తనూర్ తదితర గ్రామాలలో భారీ ఎత్తుగా బీరిడీ కార్మికులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. పనిచేస్తున్న బీడీ కార్మికులకు నేటికీ గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేకపోయారన్నారు. బీడీ యాజమాన్యాలు బీడీ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలోని వనపర్తి మహబూబ్ నగర్ జిల్లాలకు సంబంధించిన యజమాన్యులు నారాయణపేట జిల్లా లోని పలు గ్రామాలలో ఎలాంటి లైసెన్సు లేకుండా పనులు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. బీడీ కార్మికులకు తక్కువ కూలితో ఎక్కువ శ్రమను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేట జిల్లాలోని ప్రతి గ్రామంలో తనిఖీలు నిర్వహించాలన్నారు. బీడీ కార్మికులు అంజమ్మ, ఈడికి మేఘమాల, వెంకటేశ్వరమ్మ మహేశ్వరమ్మ హేమలత ,తెలుగు భాగ్యమ్మ, దాసరి పద్మ ,సరస్వతి ,పద్మమ్మ, శంకర్ బాబు ,మాసన్న పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె



**పానగల్ మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాల ఫెడరేషన్‌తో పాటు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ కు అఖిల భారత స్థాయిలో పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు పానగల్ మండల కన్వీనర్ సూర్యవంశం రాము అన్నారు. బుధవారం ఆయన పానగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఇంటింటి ప్రచారాన్ని జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మె జయప్రదం పై జనవరి 26న జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ట్రాక్టర్స్ ఆటో, సైకిల్ మోటార్స్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, రైతులు వ్యవసాయ కార్మికులు అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజయవంతం చేయాలని అయన కోరారు.

# రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులు ఎన్నికల నియమాలు పాటించాలి

## : జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్



**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల నియమావళిని అనుసరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం మక్తల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చేయం.పి ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ పార్టీ నాయకులు అనుసరించాలని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మల్లు రవికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీ, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో గురువారం కల్వకుర్తి నియోజకవర్గ వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, నాయకులు శాన్వాజ్ ఖాన్, వర్కల భాస్కర్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, రమేష్ నాయక్, జక్కుల జంగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌకుంట్ల మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి, పేద విద్యార్థులకు, గుణాత్మకమైన విద్యాను ,అందించి ప్రతి విద్యార్థి తన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపాధ్యాయులుగా మీరు అందించే బోధన ఉండాలని సుమన్ మహారాజ్ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఫౌండేషన్ వాళ్లు అందించే వర్క్ బుక్స్ పిల్లలకి ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ నిర్వాహకులు జక్కప్ప, సిఆర్పి నాగరాజు, మండల పరిధిలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌకుంట మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో పిఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం సుమన్ మహారాజ్ ఆవిష్కరణ చేశారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమనాథ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, బాలరాజు మీడియా సెక్రెటరీ, వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోత : అంధకారంలో 6 వార్డు

## - ఎస్ఈకి వినతి పత్రం అందజేసినా కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరోవార్డులో అప్రకటి విద్యుత్‌కోతతో అందకారంగా మారిందని బుదవారం సంబంధిత శాఖాధికారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కో ఆర్డినేటర్ చంద్రమౌళి మాట్లాడుతూ మంగళవారం రాత్రి 8 గంటలకు కరెంటు పోయి బుదవారం ఉదయం 11 గంటల వరకు కూడా కరెంట్ సరఫరాలేదని ఆయన చెప్పారు. అప్రకటిత విద్యుత్ కోతకు సంబంధించి ఆశాఖ కార్యాలయం ఎస్ఈకి ఫిర్యాదు చేశా మని ఆయన చెప్పారు. విద్యుత్ కోతవలన చాల ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు పరీక్షలు ఉండటం వలన కరెంటు సమస్య ఉండకూడ చూడాలన్నారు. అదేవిధంగా స్లమ్ ఏరియా పీర్లగుట్ట, గాయత్రి కాలనీ, మెట్టుపల్లిలో కరెంటు లేకపోవడం వల్ల విష పురుగులు వచ్చే ప్రమాదం ఉందని విద్యుత్ ఎస్ ఈ కి చెప్పిన్నట్లు ఆయన తెలిపారు. మెట్టుపల్లి ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వేసి కరెంటు వైర్లు మరిచారని, గాయత్రి కాలనీ విపరీతంగా పెరిగిపోతుందని అందుకు తగ్గట్లు స్తంభాలు లేవని, అక్కడ ఒక ట్రాన్స్ ఫా ర్మర్, అదే విధంగా విద్యుత్ స్తంభాలు కావాలని కోరడం జరిగిందన్నారు. ఆరవ వార్డుకు వచ్చే కరెంటు లైన్ చాలా పురాతనమైనదన్నారు. పెద్ద లైను అప్పాయిపల్లి, నర్సింగాయపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ మీదుగా పాత బజారు, హరిజనవాడ, రాయగడ్డ, గాంధీ చౌక్ , ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, పానగల్ రోడ్డు, మెట్టుపల్లి వరకు విస్తరించి ఉందన్నారు. వచ్చే వేసవి కాలం ఎక్కడ చిన్న బ్రేక్ డౌన్ అయిన రోజులో నాలుగైదు సార్లు కరెంటు తీస్తారన్నారు. ఇక్కడి ఇబ్బందులను గుర్తించి ఆర్డీఓ ఆఫీస్ దగ్గర కొత్తగా ఏర్పాటు చేస్తున్న సబ్ స్టేషన్ నుంచి కలేక్ష న్ ఇవ్వాలని కోరిన్నట్లు చెప్పారు. అదేవిధంగా వనపర్తి పట్టణ ఏఈ మేడంకు వినపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు సమస్యల సాధన కమిటీ సభ్యులు నందిమల్ల చంద్రమౌళి దాస్ నాయక్, షేక్ షావలి బాలే, అహమ్మద్, నవీన్, వెంకటేష్, శివ, బబ్బి, చందు, చైతు, రమేష్, నందిమల్ల నిఖిల్, చంద్ర తదితరులు వినతిపత్రం అందజేసినా వారిలో ఉన్నారు.

# జాతీయ బాలికా, అంతర్జాతీయ విద్య దినోత్సవాలపై అవగాహన కార్యక్రమం




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం మరియు అంతర్జాతీయ విద్య దినోత్సవాలను బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నాం అంటూ ఈరోజు విద్యా ఆరోగ్యం పోషకాహారం సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలికల హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం బాల్య వివాహాలు వివక్ష బాలికలపై హింస వంటి సమస్యలను పరిష్కరిస్తుంది అలాగే ప్రభుత్వం కూడా జాతీయ బాలిక దినోత్సవం ద్వారా ప్రతి ఆడపిల్లకు సమానత్వం గౌరవం అనే సూత్రాలను హైలెట్ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలంటూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి అమ్మాయి ప్రేరణ పొంది ప్రతి అమ్మాయికి సమాన అవకాశాలు గౌరవాన్ని అందించడం వారి విద్యను ప్రోత్సహించడం వంటి అంశాల ప్రాముఖ్యత గురించి సమాజానికి గుర్తు చేయాలంటూ ఆడపిల్లలు వంటింటికే పరిమితం అయ్యే కాలం మారిందని నేటి సమాజంలో పురుషులతో పాటు అన్ని రంగాలలో అత్యున్నత స్థాయి ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి తల్లిదండ్రులు మాకు ఆడపిల్లలే కావాలని విధంగా గర్వంగా ఎదగాలని సూచించారు. ప్రస్తుతం ఎక్కువమంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు ఉన్నత విద్యలో మహిళల భాగస్వామ్యం పెరిగింది అధిక అక్షరాస్యత రేటుకు దారితీసింది చట్టపరమైన చర్యలు అవగాహన కార్యక్రమాల ఫలితంగా బాల్య వివాహాల సంఖ్య తగ్గుదల స్పష్టంగా గమనించవచ్చు బాలికలు తమ ఆశయాలను కొనసాగించేందుకు వారి సొంత నిర్ణయాలు తీసుకోవడానికి సమాజానికి దోహదపడేలా మరింత శక్తివంతం అవుతున్నారు అంటూ బాలికల విద్య ఆవశ్యకత, బేటి బచావో బేటి పడావో, శిశు సంరక్షణ, భ్రూణ హత్యలపై, సమాజంలో మహిళలపై జరుగుతున్న హత్యలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలంటూ ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జి స్వాతి, శ్రీవాణి, శ్రీనివాసులు, ఇమాన్యుల్, ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ మెంబర్ వసంత్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ను నిర్వహించారు అంతకుముందుకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షకు సంబంధించిన పోస్టర్ ను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమాకాంత్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు 27వ తేదీన టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అందులో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి శేషయ్య నాగరాజు భీముడు రాందేవ్ రెడ్డి యాదగిరి సంధ్య అర్జున్ తదితరులున్నారు.

# అనూస్ స్కూల్ చిన్నారి సహస్ర రెడ్డి గోల్డ్ మెడల్‌కు ఎంపిక



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ స్కూల్ లో 2వ తరగతి చదువుతున్న జి. సహస్ర రెడ్డి ఇంటర్నేషనల్ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2వేల నగదుతో పాటు గోల్డ్ మెడల్ సాధించింది. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో చిన్న పిల్లలకు నిర్వహించే పోటీ పరీక్షలలో ఆమె మ్యాథమెటిక్స్ లో 40 మార్కులకు గాను 39 మార్కులు సాధించి వెయ్యి నగదు పురస్కారంతోపాటు అంతర్జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు పొంది సిల్వర్ మెడల్ సాధించింది. అలాగే సైన్స్ లో 40 మార్కులకు గాను 33 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో 50 రీజినల్ స్థాయిలో 47 వ ర్యాంకు జోనల్ స్థాయిలో 37 వ ర్యాంకు పాఠశాల స్థాయిలో 4వ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్ కు ఎంపికైంది. అలాగే ఇంగ్లీష్ పోటీ పరీక్షలో 40 మార్కులకు గాను 39 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో నాలుగవ ర్యాంకు రీజినల్ స్థాయిలో నాలుగవ ర్యాంకు జోనల్ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి వెయ్యి నగదు పురస్కారంతోపాటు జోనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ బృందం చిన్నారి సహస్ర రెడ్డిని అభినందించారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు పురస్కారంతో పాటు గోల్డ్ సిల్వర్ మెడల్స్ ఇవ్వనున్నట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో గురువారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరం ను డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ భీమా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, కంటి వైద్య శిబిరం లో కంటి వైద్య సహాయకులు లయన్ బావండ్ల వెంకటేష్ 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు, అందులో 34 మందికి శుక్లములు గుర్తించి ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఎనుగొండకు తరలించారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ యస్, శ్రీనివాస్, ఎస్ యు ఓ డాక్యా నాయక్, సుదర్శన్ రెడ్డి, ఖాదర్ తదితరులు ఉన్నారు.

## సైన్స్ సంబరాలకి ఎన్నికైన బ్రైట్ పాఠశాల విద్యార్థులు



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరము రాష్ట్ర సమగ్ర శిక్ష తెలంగాణ సహకారంతో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సైన్సు, గణితం, సాంఘిక శాస్త్రం, సమకాలీన శాస్త్ర, సాంకేతిక అంశాలపై చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహిస్తారు. 2023 చెకుముకి సైన్స్ సంబరాల పాఠశాల స్థాయిలో బ్రైట్ పాఠశాలలో 40 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని నిర్వాహకులు అశోక్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.పాఠశాల నుండి మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలకు పదవ తరగతి నుండి డి. యశశ్విని ,9వ తరగతి నుండి ఎస్ శ్రీ హర్ష, ఎనిమిదో తరగతి నుండి ఎం విద్య ఎన్నికయ్యారని తెలిపారు. మండల స్థాయికి ఎన్నికైన విద్యార్థులు 27న ఎన్టీఆర్ బాలికల డిగ్రీ కళాశాలలో పరీక్షకు హాజరవుతారని తెలిపారు. మండల స్థాయికి ఎన్నికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎంఓంప్రకాష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమండ్ల వీరయ్య ప్రమాదవశాత్తు మృతిచెం దారు. గురువారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మూడువేల రూపాయల తక్షణ ఆర్థిక సాయాన్ని తన అనుచరుడు జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేష్ ద్వారా మృతుడి భార్యకు అందజేశారు, కుటుంబానికి ఉప్పల చాటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గణేష్ పేర్కొన్నారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఉప్పల చాటబుల్ ట్రస్టు ముందు వరుసలో ఉండి సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు గణేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పరుశరాములు, పాలెపు రాజేష్, శేఖర్, అంజి తదితరులు ఉన్నారు.

## మల్లురవికి అభినందనలు తెలిపిన జడ్పీ వైస్ చైర్మన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మాజీ పార్లమెంటు సభ్యులు, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి ఢిల్లీలో తెలంగాణా ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమించబడిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకు తావివ్వద్దు

## - సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మామిళ్లపల్లి







**పానగల్ మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావివ్వకుండా ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలని పానగల్ మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన కొనసాగింది. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ మామిళ్ళపల్లి మాట్లాడారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నికలు అయిపోయాక పార్టీలను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు, అంతకు ముందు శాఖల వారీగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికను సభలో చదివి వినిపించారు. వచ్చే వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచులు ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు, సాగునీటి విషయంలో సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చే వానకాలం నాటికి కాల్వల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, సాగునీటి కాల్వల ద్వారా చెరువులు కుంటలు నింపుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

**సర్పంచులకు ఘన సన్మానం..** మండలంలోని 28 గ్రామపంచాయతీల అభివృద్ధి విషయంలో సర్పంచుల కృషి వెలకట్టలేనిదని ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, జెడ్పిటిసి లక్ష్మీ చంద్రశేఖర్ నాయక్, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు కవిత దశరథ నాయుడు లు అన్నారు. వారం రోజుల్లో సర్పంచుల పదవీకాలం పూర్తికానున్నందున ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్తు అధికారులు సిబ్బంది సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పర్యాయం సర్పంచులుగా కొనసాగిన వారు చరిత్రలో నిలిచిపోతారని గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు, క్రిమిటోరియమ్, నర్సరీల నిర్వహణ తదితర అభివృద్ధి పనుల నిర్వహణలో ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు, మండలంలో 11 గ్రామపంచాయతీలకు మొదటి సర్పంచులుగా ఎన్నిక కావడం ఎప్పటికీ గుర్తుంటుందన్నారు, రెండు సంవత్సరాల పాటు కరోనా ఇబ్బంది పెట్టినప్పటికీ అభివృద్ధి విషయంలో సర్పంచులు ఎక్కడా వెనకడుగు వేయలేదని తెలిపారు, అనంతరం గ్రామాల వారీగా సర్పంచులను ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రఘురాం ఏపీవో కురుమయ్య వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మూడు డీఎలను వెంటనే విడుదల చేయాలి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో సత్యసాయి మందిరంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవని పురస్కరించుకొని ఉదయం ఏడున్నర గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో పెన్షనర్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరుగుతుందని, మక్తల్ ఎస్ టి ఓ పరిధిలోని 600 మంది పెన్షనర్స్ అందరూ సకాలమునకు విచ్చేయాలని బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. అలాగే పెన్షనర్స్ కు గల సమస్యలను వివరిస్తూ విశ్రాంత ఉద్యోగులకు అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని, పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లను వెంటనే విడుదల చేసి ఒకేసారి బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని ,పిఆర్సి లో 30% ఫిట్మెంటులో పెన్షనర్స్ కు చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే 398 రూపాయలతో పని చేసిన ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆయన కోరినారు. విశ్రాంత ఉద్యోగులకు భవన నిర్మాణం కొరకు 500 గజాల స్థలము కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బి.గోపాలం ,ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్ ,కోశాధికారి సిద్ధి లింగయ్య, ఉపాధ్యక్షుడు కిష్టయ్య గౌడ్ ,రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్ ,రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## విద్యార్థులలో రక్తహీనత నివారణే ఎనీమియా ముక్త్ భారత్ లక్ష్యం

### - జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్






**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమమని ఉయ్యాలవాడ లోని మహత్మజ్యోతిబా పూలే బాలిక రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవికుమార్ నాయక్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో రక్త హీనత లోపం లేకుండా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమమని ప్రారంభించిందని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకి హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి రక్త హీనత ఉన్న వారికి సరైన అవగాహన కల్పించి వారికి ఐరన్ ఫోలిక్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరు సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా రక్త హీనత గుర్తించి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్లు వాడటం మరియు తరచూ చేతుల శుభ్రత పాటించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. రక్త హీనత లోపం వల్ల తరుచుగా తలనొప్పి రావడం,కళ్ళు తిరగడం, నిద్ర పట్టకపోవడం,జ్ఞాపకశక్తి తగ్గిపోవటం,ఛాతీలో నొప్పి, వేగంగా గుండె కొట్టుకోవడం, ఊపిరి తీసుకోవడం కష్టమవడం అలసట మరియు చిన్న చిన్న పనులకే నీరసపడడం, చేసే పనుల పట్ల ఆసక్తి, ఏకాగ్రత లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, వైద్యులు ఉమేర, శివ, విద్య సాగర్, ఆర్. శ్రీనివాసులు, డి.కుమార్ అర్.బి.ఎస్.కె. సిబ్బంది వినోద్, స్వప్న , పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తో పాటు మల్ రెడ్డి పల్లి నర్సపుర్ ,ఉల్లిగుండం నర్సాపూర్ ,దేశయిపల్లి ముస్తపెట్ తదితర గ్రామాలలో పలు అభివృద్ధి పనులతో పాటు గ్రామ పంచాయతి భవాన నిర్మాణం పనుల ప్రారంభోత్సవంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక పాల్గొంటారని జిల్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసు,మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి జిల్ల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఖాజా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ యువ నాయకులు బసుదే లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బోగస్ ఏజెన్సీలను సృష్టించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### - సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** ఎస్సీ కార్పొరేషన్ లో పందిరి కూరగాయల రైతుల పథకంలో అవినీతిపై విచారణ జరిపించాలి. సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం ఎస్సీ కార్పొరేషన్ లో దళిత రైతులకు పందిరి సాగు కూరగాయల పథకంలో బోగస్ ఏజెన్సీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సొమ్మును మింగేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతు 136 మంది లబ్ధిదారుల సబ్సిడీ పథకాన్ని గ్రౌండ్ చేసి దొంగ ఏజెన్సీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సొమ్మును పూర్తిగా కాజేసిన అధికారుల పైన విచారణ నిర్వహించాలని వెంటనే అటువంటి అధికారుల నుంచి సొమ్మును రికవరీ చేయాలని కోరారు అసలైన లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేయాలని ఇప్పటికే పథకంలో మోసపోయిన దళిత రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఎస్సీ కార్పొరేషన్ లో అనేక పథకాలలో అవినీతి జరుగుతుందని అందుకు అధికారులే ప్రధాన కారణమని అలాంటి అధికారుల పైన వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ గీత జిల్లా నాయకులు అశోక్ తారా సింగ్ కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని తనఖి చేసిన వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఖిల గణపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య తాసిల్దార్ శ్రీనివాసులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశించారు తనిఖీలు నిర్వహించామని ఎరువుల విత్తనాలు అమ్మకలతోపాటు లైసెన్సులు ఎవరి పేరున ఉన్నాయి వాటిని ఎవరు నిర్వహిస్తున్నారు పరిశీలించి కలెక్టర్లకు నివేదిక అందించాలని తెలిపారు చాలా చోట్ల ఒకే దుకాణంలో రెండు లైసెన్స్ ఉంచి అమ్మకాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీలు జరిపినట్లు తెలిపారు అన్ని లైసెన్స్ కరెక్ట్ గా ఉన్నాయా లేదా అని తనఖి నిర్వహించినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో ఆగ్రో రైతు సేవ కేంద్ర యజమాని దేవేందర్ తదితరులున్నారు.

## సీఎం సోదరుని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో గురువారం కల్వకుర్తి కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ ప్రాంత అభివృద్ధి, రానున్న పార్లమెంటు ఎలక్షన్ గురించి చర్చించినట్లు తెలిపారు, కల్వకుర్తి మాజీ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, నాయకులు శాన్వాజ్ ఖాన్, వర్కల భాస్కర్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, రమేష్ నాయక్, జక్కుల జంగయ్య యాదవ్, తదితరులు ఉన్నారు

### రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం

## విలువైన ప్రాణాలను కాపాడుకుందాం : జిల్లా ఎస్పీ రితిరాజ్





**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని జిల్లా ఎస్పీ రితి రాజ్, పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై రాష్ట్ర డిజిపి నిన్న విడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయడం జరిగిందని వారి ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల (జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు) లో బాగంగా జిల్లా ప్రజలకు అవగహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా లో గత సంవత్సరం లో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 100మంది చనిపోగా 148 మంది గాయపడ్డారని, మనం చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ల విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు అన్న విషయాన్నీ వాహనదారులు గమనించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా నేడు, రేపు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వారిని అభినందిస్తూ 26 వ తేది నుండి రోడ్డు భద్రతా నియమాలను పాటించకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ దరించకపోవడం, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం, మైనర్ డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, రాస్ డ్రైవింగ్ చేసే వారికి వారికి జరిమానాలు విధించడం తో పాటు జరిమానాలు చెల్లించేవిధంగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించిన వారికీ పూలతో అభినందనలు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగ పోలీస్ స్టేషన్ల అదికారులు తమ పరిధి లోని రోడ్ల పై వెళ్లే వాహనదారులు వారి భద్రతా కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించిన వాహన దారులకు పుష్పాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అందులో హెల్మెట్, షీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని , అతి వేగం, ర్యాస్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీస్ అదికారులు వాహనదారులకు సూచించారు.

## 25న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బాలకిషన్ పిలుపు



**పానగల్ (మేజర్ న్యూస్ ):** రవాణా రంగ కార్మికులపై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ సంఘం ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 25న నిర్వహించనున్న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలకిషన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రేమద్దుల బస్టాండ్ చౌరస్తాలో డ్రైవర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు, భారత న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 106(1)(2 ) ద్వారా రోడ్ ప్రమాదం జరిగి ఆసమయంలో రక్షణ కోసం స్పాట్లో డ్రైవర్ వెళ్లి పోతే హిట్ అండ్ రన్ కింద రూ. 7 లక్షల వరకు జరిమాన తోపాటు 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ చట్టం తెచ్చారని ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మయ్య, నాయకులు బాలకృష్ణయ్య నరేష్, గోవర్ధన్ రెడ్డి, లింగస్వామి, సురేష్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు నాలుగు లక్షలను విరాళం ఇచ్చిన భక్తుడు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలుకు చెందిన కెఎంసి కంపెనీకి చెందిన ప్రభాకర్ రెడ్డి కవిత దంపతులు రూ నాలుగు లక్షల డిడి రూపకంగా విరాళమును ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య కమిటీ సభ్యుడు వెంకటనారాయణ రెడ్డి లకు బుధవారం రోజు కార్యాలయంలో అందజేశారు. రూ 4 లక్షల రూపాయలను ఆలయ అభివృద్ధి కొరకు ఉపయోగించుకోవాలని భక్తుడు ఆలయ కమిటీ కి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలు ఎంతో ప్రాముఖ్యతతో ఈ ప్రాంతంలో ఉన్నాయని ప్రతిరోజు వేలాది మంది భక్తులు వివిధ దూర ప్రాంతాల నుండి ఆలయాలను దర్శించుకోవడానికి రావడం జరుగుతుందని ఆలయాల అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని ఈ విరాళం అందజేయడం జరిగిందని భక్తుడు ఆలయ కమిటీ కి సూచించారు. అలాగే ఈ ప్రాంతంలో 9 నవబ్రహ్మ ఆలయాలు నిర్మించబడ్డాయని ఈ ఆలయాలు అప్పటి రాజులు చాలా పవిత్రతతో అద్భుతంగా నిర్మించబడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ చంద్రయ్య చారి తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 5,6 తేదీలలో చేపట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ కోరారు. బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో జరిగిన జిల్లా మాదిగ జే.ఏ.సి.ముఖ్యనాయకుల సమావేశం లో వారు మాట్లాడారు. మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి.రవి పిలుపు మేరకు వర్గీకరణ బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బి.జే.పి.పభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.,కమిటీలతో కాలయాపన చేయకుండా మాదిగలకు న్యాయంచేయాలన్నారు. జనాభా దామాషా ప్రకారం గా వర్గీకరణ చేస్తేనే ఎస్సీ లందరికీ న్యాయం జరుగుతుందని నిరుద్యోగ సమస్య ఉండదన్నారు ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి. జిల్లా నాయకులు లింగంపేట సుమన్,అరుణ్, మల్లరి అరుణ్ కుమార్, కొత్తపల్లి కృష్ణకుమార్, పులిజాల విజయ్ కుమార్, తూముకుంట రామకృష్ణ,బొర్రా కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీలకు పియు క్రీడాకారుల పయనం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయం చెస్ పురుషుల జట్టు బుధవారం నాడు భారతీ దాసన్ యూనివర్సిటీ తమిళనాడులో నిర్వహిం చే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటుందని పియు పిడి డా :శ్రీనివాస్ బుధవారం ప్రకటన తెలిపారు. క్రీడా పోటీలు ఈనెల 26 నుండి 29 వరకు నిర్వహిస్తారు. క్రీడాకారులకు ట్రాక్ సూట్ మరియు టీం యూనిఫాంసును అందజేసి క్రీడాకారులు ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని యూనివర్సిటీ పీడీ డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో గాలెన్న, మధు, డాక్టర్ భాస్కర్, నరేష్ మన్నెం పాల్గొన్నారు.

## వృద్ధురాలు తప్పిపోయింది : పోలీసులకు ఫిర్యాదు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి వృద్ధురాలు కొత్త పద్మమ్మ వయస్సు 60 సంవత్సరాలు ఇంటినుండి ఈ నెల 7న బయలుదేరింది ఇంకా రాలేదని ఆమె కొడుకు శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.తన తల్లి ఆచూకీ ఎవరికైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కృష్ణ మేజర్ న్యూస్:** తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు జాతీయ రహదారి 150 మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ విజయ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చేగుంట గ్రామ శివారులో జాతీయ రహదారి ప్రక్కన విశ్వ జ్యోతి దాబా యజమాని రమేష్ తండ్రి రాజన్న మంగళవారం రాత్రి 11గంటలకు యాజమాని దాబాను మూసివేసి కెఎ13ఎమ్ఎ3695 తనకారులో సైదాపూర్‌వైపు వెళ్తుండగా రహదారి మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి బోల్తపడటంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందటంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఎలాంటి అనుమతులు లేకుండా ఒక ఇసుక ట్రాక్టర్ అక్రమంగా తీసుకొని వెళ్లడంతో నిఘా ఉంచిన అల్లంపూర్ పోలీసులు అక్రమంగా తీసుకొని వెళుతున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకోవడం జరిగింది. అల్లంపూర్ ఎస్సై ఎం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం అల్లంపూర్ మండలం లింగన్వాయ్ గ్రామానికి చెందిన గణేష్ అనే వ్యక్తి ట్రాక్టరు వేరే ప్రాంతం నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకొని తీసుకువెళ్ళుతుండడంతో నిగా ఉంచిన అలంపూర్ పోలీసులు పట్టుకోవడం జరిగిందని అన్నారు. అధికారుల అనుమతి లేకుండా రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని అల్లంపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ట్రాక్టర్ పై ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించిన అట్టివారిపై నిఘ ఉంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై రమేష్ తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. మంగళవారం రాత్రి లింగనవాయి గ్రామంలో కానిస్టేబుల్ ఆంజనేయులు హొంగార్డు వెంకటేశ్వర్ రెడ్డి ఇద్దరు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆ గ్రామంలో ని ట్రాక్టర్ నెంబర్ ఏపీ 21 టి 2 4392 గల ట్రాక్టర్ డ్రైవర్ అక్రమంగా ఇసుకను వేసుకొని వస్తుండడంతో అక్కడే ఉన్న పోలీసులను చూసి పరారు అయ్యారన్నారు. అక్రమంగా తీసుకొని తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పోలీసులు అలంపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు ఆధ్వర్యంలో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు.

# ఘనంగా బాలిక దినోత్సవం












**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మండలం దేవునిగుట్ట తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని కేజీవీబీ స్కూల్ లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ మెహరూన్నిసా బేగం ముఖ్యఅతిథిగా హాజరై పౌష్టికాహారం లోపం, మైనర్ బాలికల వివాహం, బాలికల హక్కులు, జెండర్ ఈక్వాలిటీ తదితర అంశాలను వివరించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ తబసుమ్, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుగుణ పద్మ, అంజలి, అంగన్వాడి టీచర్ యాదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండల కేంద్రంలో యుపిఎస్ ప్రైమరీ స్కూల్ జాతీయ బాలికా దినోత్సవం మరియు అంతర్జాతీయ విద్య దినోత్సవాలను ఉత్సాహంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూమిక ఉమెన్స్ కలెక్టివ్ యువ కేంద్ర వాలంటరీ నరేష్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నాం అంటూ ఈరోజు విద్యా ఆరోగ్యం పోషకాహారం సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలికల హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం బాల్య వివాహాలు వివక్ష బాలికలపై హింస వంటి సమస్యలను పరిష్కరిస్తుంది ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి అమ్మాయి ప్రేరణ పొంది ప్రతి అమ్మాయికి సమాన అవకాశాలు గౌరవాన్ని అందించడం వారి విద్యను ప్రోత్సహించడం వంటి అంశాల ప్రాముఖ్యత గురించి సమాజానికి గుర్తు చేయాలంటూ ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప ప్రస్తుతం ఎక్కువమంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు ఉన్నత విద్యలో మహిళల భాగస్వామ్యం పెరిగింది అధిక అక్షరాస్యత రేటుకు దారితీసింది చట్టపరమైన చర్యలు అవగాహన కార్యక్రమాల ఫలితంగా బాల్య వివాహాల సంఖ్య తగ్గుదల స్పష్టంగా గమనించవచ్చు బాలికలు తమ ఆశయాలను కొనసాగించేందుకు వారి సొంత నిర్ణయాలు తీసుకోవడానికి సమాజానికి దోహదపడేలా మరింత శక్తివంతం అవుతున్నారు సమాజంలో మహిళలపై జరుగుతున్న హత్యలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలంటూ భూమిక ఉమెన్స్ కలెక్టివ్ వాలంటరీ నరేష్ పేర్కొన్నారు.

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని సావిత్రి బాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ రిజిస్టర్ సుశీల హాజరై బాలికలు అన్ని రంగాల్లో ధైర్యంగా రాణించాలని సూచించారు, అనంతరం విద్యార్థినీలతో కలిసి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజేందర్, అధ్యాపకులు ప్రవళిక, రహమత్, నవీన్, అమీర్, సిద్ధార్థ, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** జాతీయ బాలికల దినోత్సవం జనవరి 24 పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బేటీ బచావో బేటీ పడావో, నెవర్ గివ్ అప్, అమ్మాయిలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరుతూ... అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, కో ఆర్డినేటర్ పరిమళ దీప్తి, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చిన్నంబావి టీయూడబ్ల్యూజే (ఐజెయు) నూతన కమిటీ ఏర్పాటు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రంలో జర్నలిస్టు నూతన కమిటీని గురువారం టీయూడబ్ల్యూజే (ఐ జె యు) వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, రవీందర్ రెడ్డి జాతీయ కౌన్సి ల్ నెంబర్ సీనియర్ జర్నలిస్టు పౌర్ణ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నంబావి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్నంబావి మండల అధ్యక్షుడుగా భాను ప్రకాష్ గౌడ్ సాక్షి విలేకర్, గౌరవ అధ్యక్షులుగా శ్రీకాంత్ సూర్య పత్రిక, ఉపాధ్యక్షులుగా శివశంకర్ ఆంధ్రజ్యోతి, సత్యం మనతెలంగాన, హరికిషన్ రెడ్డి మా భూమి, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ నాయుడు నమస్తే తెలంగాణ, కోశాధికారిగా కిరణ్ కుమార్ జనంసాక్షి , సహాయక కార్యదర్శి కరుణాకర్ నాయుడు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నరని తెలియజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని సంఘం ఐక్యత కొరకు నూతనంగా ఎన్నుకోబడిన నూతన మండల కమిటీ కృషిచేయాలని కోరారు.అదేవిధంగా జర్నలిస్ట్ ల సమస్యల గురించి స్థానిక మంత్రి జూపల్లి కృష్ణ రావు దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మండల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉగేందర్, అంజి,హరికిషన్ రెడ్డి, రమేష్ నాయుడు, రాజు కుమార్, శ్రీను, శేఖర్,కృష్ణ.

## క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కబ్బడ్డి , ఖో ఖో, ఉపన్యాసం, వ్యాసరచన ,క్విజ్,,ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి, శారీరక దృఢత్వం కలగజేస్తాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు వారానికి రెండు పీరియడ్లు ఆటలకు కేటాయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు దత్త ప్రసాద్, పి.సునీత, అనిల్ కుమార్, ఎల్లప్ప, అతిక్ ఫాతిమా, రామచంద్రయ్య, సోమనాథ్, కే సునీత, రవికుమార్, స్వామి, అంజమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో కరాటే జాతీయ స్థాయి పోటీలలో గద్వాల క్రీడాకారుల ప్రతిభ



**గద్వాల మేజర్ న్యూస్ :** తైక్వాండో కరాటే జాతీయ స్థాయి పోటీలలో గద్వాల క్రీడాకారులు జూనియర్ విభాగంలో రజత పతకం సాధించినట్లు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ కే శ్రీహరి తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలో రజత పతకం సాధించిన కరాటే క్రీడాకారులను మాస్టర్ కే. శ్రీహరి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 27, 28 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన ప్రణవ్ సాయి గౌడ్, అభినవ్, నందకిషోర్ విద్యార్థులు, ఈ నెల 19, 20, 21 రాజస్తాన్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీలో పాల్గొని జూనియర్ విభాగంలో పాల్గొని రజత పతకాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. రజత పతకం సాధించిన క్రీడాకారులను కోచ్ రమేశ్వరి అభినందించి రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి



**అచ్చంపేట అర్బన్ మేజర్న్యూస్:** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని ఐఎన్ టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండీ గౌస్ పాష కోరారు. 25 సంవత్సరాలుగా ఒకే పార్టీనీ నమ్మకొని,నమ్మకంగా ఉండి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలనీ కోరారు నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చెయ్యాలని కోరారు కార్యక్రమంలో అమీర్,మౌలానా. నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ చేత ప్రాణాలను కాపాడుకోండి : సిఐ రాజు



**అలంపూర్ మేజర్ న్యూస్:** వాహనదారులు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకొని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని అల్లంపూర్ సీఐ రాజు అన్నారు. బుధవారం రోజు అల్లంపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల చేత మున్సిపాలిటీలో ర్యాలీ నిర్వహించారు. అటువైపు వెళ్లే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వెళుతుండడంతో విద్యార్థుల చేత వాహనదారుడికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ను ధరించి కుటుంబ సభ్యులతో సుఖంగా వెళ్లి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. తలపై హెల్మెట్ ధరించడం వల్ల పెను ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని హెల్మెట్ లేకుండా ఏ ఒక్కరు వాహనాన్ని నడపవద్దని వాహనదారులకు సీఐ విన్నవించారు. వాహనం నడిపే ప్రతి వాహనదారుడు ఒక నిమిషం ఆలోచించి హెల్మెట్ ను తప్పనిసరిగా తలపై ఉంచుకొని వాహనాన్ని నడపాలని ఆలోచన ప్రతి వాహనదారుడు పై ఉండాలని ఈ సందర్భంగా సిఐ వారికి సూచించారు. వాహనదారుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు అరికట్టవచ్చని అన్నారు. హెల్మెట్ సీటు బెల్టు అతివేగం ర్యాష్ డ్రైవింగ్ మద్యం తాగి డ్రైవింగ్ చేయడం మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటివి చేయవద్దని వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అల్లంపూర్ సిఐ రాజు పలు సూచనలు సలహాలను సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ జడ్పీహెచ్ఎస్ హరిజనవాడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయుడు మహబూబ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి చెందిన బూత్ స్థాయి కమిటీల నియామకం - కాంగ్రెస్ యువ నాయకులు రాజశేఖర్

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కార్యకర్తలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువత కీలక పాత్ర వహించబోతుంది దానికి అనుకూలంగా ప్రతి ఒక్క గ్రామంలో యూత్ కమిటీ ముఖ్యం అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు మై భూత్ 10 యూత్ కమిటీ ప్రతి గ్రామంలో వేస్తున్నామని ప్రతి ఒక్కరు సహకరించి ప్రతి గ్రామం నుండి 12 మంది లేదా 15 మంది కమిటీ సభ్యుల పేర్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాజశేఖర్ కోరారు.

## పోగొట్టుకున్న ఫోన్ ను బాధితునికి అప్పగింత : ఎస్సై వెంకటేష్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర పట్టణ కేంద్రానికి చెందిన గోపి రాజు అనే వెక్తి తమ విధులు నిర్వహించేందుకు ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా జేబులో కేచి ఫోను జారి పడిందని. బస్సు దిగి చూసుకునే సమయానికి ఫోను లేదని. తెలుసుకొని వెంటనే పొలిస్ వారిని ఆశ్రయించి సమాచారం ఇవ్వగా. వారు వెంటనే స్పందించి వారం తర్వాత ఫోన్ తెప్పించి అప్పగించడం జరిగిందని వారు తెలిపారు.. బాధితులు స్థానిక ఎస్సై గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి నారాయణకి ఘన సన్మానం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** వ్యాస కళాక్షేత్రం సకల కలల మహోత్సవ స్వచ్ఛంద సంస్థ వారిచే వివిధ రంగాలలో విశిష్ట సేవ చేసి అవార్డులు పొందిన వారికి అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణచే శాలువా,పూలమాల, ప్రశంస పత్రము అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 31 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎందరినో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన రిటైర్ హెచ్ ఎం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి నారాయణనీ సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తాను ఏ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలకు కావాల్సిన భౌతిక వనరులను కల్పించడం జరిగిందని అన్నారు. 2008లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2012లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2017లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారని అన్నారు. ఇవేకాక వివిధ స్వచ్ఛంద సంస్థలచే సుమారు 30 అవార్డులను అందుకున్న ఉపాధ్యాయుడని అన్నారు.పిల్లలకు కావలసిన టై బెల్టులు గుర్తింపు కార్డులు మధ్యాహ్న భోజన ప్లేట్లు గ్లాసులు,పాఠశాలకు కావలసిన కుర్చీలు,బెంచీలు, టేబుల్స్,సౌండ్ సిస్టమ్స్, పల్కపల్లి పాఠశాలలో హరితహారం కింద 700 మొక్కలు నాటించటం జరిగింది అని. ఇలాంటి సేవ చేసిన నారాయణ సన్మానించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ పెరుముల వేద వ్యాస్ వెంకటేష్, రాములు,భాస్కర్, క్రాంతి,నరేందర్,ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ డైలీ వైస్ వర్కర్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఏటిడిఓ ఆఫీసులో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు.కాలేజీ హాస్టల్ డైలీ వైస్ వర్కర్లలు యూనియన్ నాగర్ కర్నూలు జిల్లా కమిటీ అధ్యక్షులు మద్దెల సురేందర్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను నాగర్ కర్నూలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి చేతులపైన ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు అదే విధంగా యూనియన్ నాయకులు గిరిజన అభివృద్ధి అధికారికి పలు సమస్యలపైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది పెండింగ్ జీతాలు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గేజిట్ ప్రకారం పెరిగిన జీతాలు. హాస్టల్స్. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కూలీలకు డిటిడిఓల ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని.తపాల శాఖ ఇస్తున్న భీమను డిటిడిఓ ద్వారా భీమా చేయించాలని. ప్రతి ఒక్కరికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో ఏసిఎంఓ డి తిరుపతయ్య, జిహెచ్ఎం ఉమాదేవి, హెచ్ఎం కే చంద్రశేఖర్ , ఏం లింగస్వామి. నాలుగో తరగతి ఉద్యోగస్తులు గౌరవ సలహాదారులు ఎల్లమ్మ, లింగమ్మ,పెంటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ భరత్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, రాంజీ నాయక్, అలివేల, ఎల్లమ్మ, సంఘ సభ్యులు ఖాజాబీ, లక్ష్మి, సుజాత, కాశయ్య, సుజాత ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్నివీర్‌లకు ఆహ్వానం - ఎంవిఎస్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం





**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** యంవియస్, మరియు ఏంటిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో యన్. యస్ యస్ అధ్వర్యంలో బుధవారం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిర్ వింగ్ కమాండర్ గురుప్రీత్ హత్వల్ మాట్లాడుతూ ,అగ్నిపత్ స్కీమ్ లో బాగంగా నిరంతరం గగనతల గస్తితో , దేశ రక్షణ లో అత్యంత కీలక విభాగం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అని కేవలం ఇంటర్మీడియట్ అర్హతతో కొలువు సాధిచుకోవచ్చని అన్నారు.ఈ కొలువు సాధించడానికి ఎంపిక మూడు దశలుగా జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు నాలుగేళ్లపాటు విధులు నిర్వర్తించే అవకాశం కల్పిస్తారని మొదటి ఏడాది 30000, రెండో ఏడాది 33000, మూడో ఏడాది 36500, నాలుగో ఏడాది 40000 చొప్పున వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.పద్మావతి మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి విద్యార్థి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెప్టెన్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని దేశ సేవకు అంకితభావంతో పనిచేయాలి అన్నారు. ప్రత్యేకంగా యన్ సి సి విద్యార్థులకు ఏడు మార్కులు అదనంగా కలుస్తయని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఎయిర్‌ఫోర్స్ అధికారి గురుప్రిత్ హత్వాల్, డీ.వై.యస్. ఓ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, యన్‌యస్‌యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, స్వరూప అధ్యాపకులు, ఎన్సిసి ఏఎన్ఓ లెఫ్టినెంట్ రాజేశ్వరి, డివైఎస్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం అందజేసిన విజన్ గ్రూప్ అధినేత నాగం తిరుపతిరెడ్డి





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన నాడిమింటి మల్లేశ్ (20) సం. %ం/శీ% డాకరు అనే వ్యక్తి సోమవారం నాడు సొంత పని నిమిత్తం నాగర్‌కర్నూలు కి వెళ్లి వస్తుండగా గుడిపల్లి దగ్గర రోడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు, పరిస్థితి విషమంగా ఉండటంతో మొదట అన్ని నాగర్ కర్నూల్ ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కు తరలించారు అక్కడ ప్రమాద బాధితుడు మల్లేష్ కి డాక్టర్లు గుండె దగ్గర గాయం తీవ్రంగా ఉండటం తో పరిశీలించి గాయల తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల అత్యవసర శాస్త్ర చికిత్స చేయడం తప్పనిసరి అని అందుకోసం మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది అని చెప్పరు, కానీ మల్లేష్ తండ్రి గతంలో చనిపోవడం వల్ల తల్లి వారిని పెంచింది కానీ, వాళ్ళ చాలా బీద పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకుని గ్రామస్తులు ఆపద సమయంలో తమకు తోచిన సాయం చేస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న వెంటనే విజన్ గ్రూప్, ఛైర్మెన్ నాగం తిరుపతి రెడ్డి వారి కుటుంబానికి ఆర్థికంగా 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఇంకా అవసరమైతే తగు సాయం చేస్తానని చెప్పారు.నాగపూర్ గ్రామస్తులు కూడా అందరూ కలిసి మానవత్వంతో మరింత ఆర్థిక సహాయం చేశారు. బుధవారం వరకు మొత్తం 65 వేల రూపాయల వరకు దాతలు ఇచ్చారని బంధువులు చెప్పారు. ఇంకా కావాల్సిన ఆర్థిక సాయం కోసం కుటుంబ సభ్యులు బంధువులు దాతలను కోరుచున్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం వైపు చూస్తున్న పారిశ్రామికవేత్తలు

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసిన టిపిసిసి ప్రతినిధి దత్తాత్రేయ ముదిరాజ్



**బాలానగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామి కవే త్తలు రాష్ట్రం వైపు చూస్తు న్నారని రేవంత్ రెడ్డి పాలనలో పారిశ్రమ రంగం అభివృద్ధి వైపు పయనిస్తుందని నందమూనీ దత్తాత్రేయ తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన విజయవంతంగా ముగించు కొని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా బుధవారం టిపిసిసి ప్రతినిధి మరియు స్టేట్ కోఆర్డినేటర్ నందమూనీ దత్తాత్రేయ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి కాసేపు మాట్లాడారు ప్రస్తుత రాజకీయ అంశాలు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన తీరు గురించి ఆర తీశారని భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారని దత్తాత్రేయ తెలిపారు. ఈ సందర్భంగా దామోస్ పర్యటనలో 40,000 వేల కోట్లకు పైగా పెట్టుబ డులు కోసం ఒప్పందాలు చేసుకోవడంపైదత్తాత్రేయ సంతోషం వ్యక్తం చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని, తాంద్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కొలువుదీరిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రణాళిక బద్ధంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు, ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న రోజే ఆరు గ్యారెంటీలపై సంతకం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు, ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లోనే పేద ప్రజల అభ్యున్నతి కై రెండు గ్యారెంటీలు అమలు చేశారని, మరో రెండు గ్యారెంటీలు పార్లమెంటు ఎన్నికలలోపే అమలవుతాయన్నారు, మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుజువు చేశారని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి ఫలాలు పేద ప్రజలకు అందుతాయని, ప్రతిపక్షాల ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు, గత ప్రభుత్వం చేసిన అవినీతి, ఆరోపణలు ప్రజల్లో ఎండగడతామన్నారు, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతుందన్నారు, దావోద్ పర్యటన అనంతరం నలబై వేల కోట్లు పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి రావడం అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి అభినందనీయమన్నారు, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఒక హబ్ గా ఏర్పడుతుందన్నారు, ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఆశాదీప్ రెడ్డి ప్రజలకు సూచించారు.

## క్రషర్ మిషన్ ఏర్పాటుకు తప్పుడు ఎన్‌ఓసీ ఇచ్చారు

### - యంపీటీసీ గోపికృష్ణ,చౌడూర్ రైతులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** చౌడూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ కు గత యంఆర్వో తప్పుడు ఎన్‌ఓసీ ఇచ్చారు అని చుట్టూ ఉండే రైతులకు నోటీసు ఇవ్వకుండా పంచనామా చేసి పై అధికారులకు పంపడంతోనే ఎన్‌ఓసీ ఇచ్చారు అని చౌడూర్ గ్రామ యంపీటీసీ గోపికృష్ణ చౌడూర్ గ్రామ రైతులు తహశీల్దార్ మల్లికార్జున రావు కు వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే విచారణ చేపట్టాలని తహశీల్దార్ మల్లికార్జున రావును కోరారు. అక్కడ జరుగుతున్న పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## క్రీడలు ప్రతివిద్యార్థికి అవసరం

### - జిల్లా యువజన మరియు క్రిడల శాఖ అధికారి సీతారాం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఈ ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సీతారాం క్రీడలను ప్రారంభించారు. అందులో భాగంగా సీతారాం మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు చదువుతోపాటు తప్పనిసరని క్రీడలను విద్యార్థులకు బాల్య దశ నుంచే ప్రోత్సహించడం ద్వారా వారి లోఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీయవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు గణతంత్ర వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఆటల పోటీలను నిర్వహించడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు మాట్లాడి స్వయంగా ఆటలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షేక్ ఖాజబి ,కోదండరాములు, వనిత, ఉమాదేవి, ముజఫర్, దశరథం, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పథకంలో అదనపు గదుల ప్రారంభోత్సవం

### - ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్, పల్లెగడ్డ గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను, మాధవరం గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మండల కేంద్రంలో మరికల్ పల్లెగడ్డ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను, మాధవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని, తీలేరు గ్రామంలో మన ఊరు మన బడి పథకంలో అదనపు గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదవాలని అని విద్యార్థులకు చెప్పారు అంతేకాకుండా క్రీడలు ఆడడం ద్వారా మనము శారీరకంగా మానసికంగా ఎంతో చురుకుదనంగా ఉంటామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు లక్ష్యంతో చదివి ఎదగాలంటూ అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే చదువుతోనే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చు అని ఆమె తెలిపారు. తీలేరు గ్రామ సర్పంచ్ కే.రేవతమ్మ మాట్లాడుతూ పాఠశాలను హై స్కూల్‌గా మార్చాలని ఆమె కోరారు. పాఠశాలకు అదనపు గదులు, ప్లే గ్రౌండ్, డిజిటల్ క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, మంజూరు చేయాలన్నారు. పాఠశాలల్లో సంవత్సరాల పాటుగా పనిచేస్తున్న స్వీపరును ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలని ఆమె సభా ముఖంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డిని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ పాఠశాలలో సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. పాఠశాలకు ప్లే గ్రౌండ్ తదితర సమస్యలపై దశలవారీగా మంజూరుకు సహకరిస్తానన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ రేవతమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి శాలువా, పూలమాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో భవనాలు చక్కగా నిర్మాణం చేయించిన మరికల్ మండల పంచాయతీరాజ్ ఏఈ వెంకటేష్‌ను మరికల్ మండల ఆర్ఐ శ్రీశైలం ను అభినందించారు. అనంతరం సర్పంచు రేవతమ్మ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి, డిఇఓ మహమ్మద్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, నాయకులు సూర్య మోహన్ రెడ్డి. జంగిడి ఆంజనేయులు. జంగిడి రవికుమార్. హరీష్ కుమార్. టైసన్ రఘు. చెన్నయ్య. గోవర్ధన్ కుమ్మరి రాజు, రాము, డీలర్ రవికుమార్, ప్రభాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక సంబరాలు

### - ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం - హాజరైన పియు రిజిస్టర్ ప్రొఫెసర్ గిరిజ మంగతాయారు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. మొదటి రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమానికి పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ గిరిజ మంగతాయారు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ, ఎన్ఎస్ఎస్ పాలమూరు యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ సుభాషిణి ఆధ్వర్యంలో అతిథులను సంస్కృతి సాంప్రదాయాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రశంసించారు. తమ సంస్కృతిని గుర్తెరిగి, వివిధ రాష్ట్రాల సంస్కృతులను అవగాహన చేసుకుని భారతీయ తత్వమైన విన్నత్వంలో ఏకత్వాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ అప్పయ్య చిన్నమ్మ మాట్లాడుతూ వాలంటీర్ల కృషిని యూనివర్సిటీ ప్రోత్సాహాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ బాధ్యతాయుత తత్వాన్ని ప్రశంసించారు. వాలంటీర్లంతా వారి తల్లిదండ్రులకు, విద్యా సంస్థకు రుణపడి ఉండాలని పి యు కో ఆర్డినేటర్ డా.ప్రవీణ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో దేశస్థాయిలో వివిధ ఎన్ఎస్–ఎస్ క్యాంపులకు ఎంపికైన వాలంటీర్ల తల్లిదండ్రులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. వాలంటీర్లను, తల్లిదండ్రులను సన్మానించారు. వివిధ రాష్ట్రాల క్యాంపులలో తాము పొందిన అనుభవాలను వాలంటీర్లు, తల్లిదండ్రులు తమ అనుభూతులను సభాముఖంగా పంచుకున్నారు. ఆనందంతో తల్లిదండ్రులు కంటతడి పెట్టడం గమనార్హం. స్థానికులకు వివిధ సామాజిక రుగ్మతులపై అవగాహన కల్పించదానికి ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల ఆవరణని అద్దంలా శుభ్రపరచి మైనర్ రిపేర్లు చేపట్టారు. వాలంటీర్లు ఆహ్లాదకరమైన నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బి.జ్యోతి, బుక్క మహేష్, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్, పెద్దలు రమేష్, కళాశాల సంస్కృత అధ్యాపకులు విట్టల్, తెలుగు అధ్యాపకులు బాలరాజు, ఎన్ఎస్ఎస్ టీం లీడర్ రాఘవ తో పాటు వాలంటీర్లు,పాఠశాల విద్యార్థులు గ్రామ యువత పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 200 కిలోల బెల్లం పట్టివేత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం మధ్వారం గ్రామంలో కోమటి రవి అనే వ్యక్తి కి చెందిన హనుమాన్ కిరాణంలో పటిక బెల్లాన్ని నిల్వ ఉంచి వాటిని చుట్టుపక్కల గ్రామాల తండాలకు అమ్ముతున్నాడని పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 200 కిలోల బెల్లం పట్టుకొని వాటి విలువ10 వేల రూపాయలు ఉంటుందని అట్టి బెల్లాన్ని మరికల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా బెల్లాన్ని నిలువ ఉంచినందున కోమటి రవి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.